

తెలంగాణ సిద్ధాంతకర్తకు ఘననివాళులు 2



విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించడమే లక్ష్యం 2



AKSHARA TODAY

అక్షర టుడే

TOWARDS... TRUTH. TRUST. TREND

www.aksharatodaynews.com


## ముర్రుపాలు బిడ్డకు అమృతంతో సమానం




**అక్షరటుడే, కోటగిరి:** పుట్టిన బిడ్డకు ఇచ్చే ముర్రుపాలు అమృతంతో సమానమని ఇన్‌ఛార్జి సీడీపీవో నందిని అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా పోతంగల్ మండల కేంద్రంలోని సాయిబాబా కల్యాణ మండపంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సీడీపీవో మాట్లాడుతూ.. పుట్టిన గంట నుండి ఆరు నెలల వరకు తల్లిపాలు తాగించాలని సూచించారు. టీవీలు ఫోన్లు చూస్తూ, బిడ్డకు పాలు ఇవ్వవద్దన్నారు. సర్పంచ్ కల్లూరి సంధ్య, సూపర్‌వైజర్లు, వెంకట్ రమణమ్మ, కొమరమ్మ, కృష్ణవేణి పాల్గొన్నారు.





## బాధ్యతలు స్వీకరించిన ఇన్‌ఛార్జి కలెక్టర్ భవేష్ మిశ్రా

**అక్షరటుడే, నిజామాబాద్ సిటీ :** జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్‌గా భవేష్ మిశ్రా గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఉదయం 10.45 గంటల సమయంలో కలెక్టరేట్‌కు చేరుకున్న ఆయనకు అధికారులు స్వాగతం పలికారు. కలెక్టరేట్‌కు చేరుకున్న భవేష్ మిశ్రా నేరుగా తన ఛాంబర్‌కు వెళ్లి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన అధికారులతో సమావేశమై వివిధ శాఖల పనితీరుపై సమీక్ష నిర్వహించారు. భవేష్ మిశ్రాకు అదనపు కలెక్టర్ భుజంగరావు, ట్రైనీ కలెక్టర్ సురేష్, డీఆర్వో గీత తదితరులు స్వాగతం పలికారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మూడు నెలల పాటు ప్రసూతి సెలవులో ఉన్నారు. ఇటీవలే ఆమె ఆడబిడ్డకు జన్మనిచ్చారు. ఇన్‌ఛార్జి కలెక్టర్ భవేశ్ మిశ్రా ఇలా త్రిపాఠికి భర్త కావడం విశేషం. ఆయన ప్రస్తుతం నిర్మల్ కలెక్టర్‌గా ఉన్నారు.




## రిటైర్డ్ సీఐ ఆంజనేయులుకు ఘన సన్మానం

**అక్షరటుడే,నిజామాబాద్ క్రైం:** పోలీస్‌శాఖలో 42ఏళ్లుగా సేవలందించి పదవీవిరమణ చేసిన సీఐ ఆంజనేయులును బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బొబ్బిలి వేణుగోపాల్ ఘనంగా సన్మానించారు. సీఐ ఉద్యోగ విరమణ సన్మాణ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన సీఐ సేవలను కొనియాడారు. రిటైర్‌మెంట్ అనంతరం శేషజీవితం ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నామని వేణుగోపాల్ అన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో ప్రభుత్వం సేకరించిన ధాన్యాన్ని మిల్లింగ్ చేసి.. ఎఫ్‌సీఐకి బియ్యం అప్పగించాల్సిన మిల్లర్లు అక్రమాలకు పాల్పడుతున్నారు. సీఎంఆర్ అందించడంలో మాయజాలం చేస్తున్నారు. ధాన్యం, బియ్యం పక్కదారి పట్టించి రూ.కోట్లు స్వాహా చేస్తున్నారు. ఏళ్లు గడుస్తున్నా.. సీఎంఆర్ బకాయిలు ఇవ్వడంలో జాప్యం చేస్తున్నారు. అయినా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టడం లేదు.

- అక్షరటుడే, డిచ్‌పల్లి



# మిల్లర్ల మాయాజాలం

- రూ.కోట్ల విలువైన ధాన్యం మాయం
- బియ్యం స్వాహా చేసిన వైనం
- విజిలెన్స్ తనిఖీల్లో బయటపడుతున్న అక్రమాలు

సీఎంఆర్ కేటాయింపుల్లో భారీ అక్రమాలు వెలుగుచూడటం తీవ్ర సంచలనం సృష్టిస్తోంది. ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసేందుకు సేకరించి, రైస్ మిల్లులకు అప్పగించిన సన్నధాన్యం మిల్లుల్లో కనిపించకుండా పోవడం వెనుక పెద్ద ఎత్తున గోల్‌మాల్ జరిగినట్లు స్పష్టమవుతోంది. ధాన్యాన్ని మరాడించి (మిల్లింగ్ చేసి) పేదలకు అందించాల్సిన కొందరు రైస్ మిల్లర్లు, ఆ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తూ రూ. కోట్లలో ప్రజాధనాన్ని స్వాహా చేస్తున్నారు. మార్కెట్లో ధాన్యం ధర పెరగడం, పొరుగు రాష్ట్రాల్లో మంచి డిమాండ్ ఉండటంతో.. అక్రమంగా తరలించి విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది.

### తనిఖీలకు ఆదేశం

ధాన్యాన్ని సంవత్సరాల తరబడి పెండింగ్‌లో పెడుతూ నిర్లక్ష్యం వహించడం, టెండర్ దక్కించుకున్న గుత్తేదారులకు బియ్యం అప్పగించకపోవడంపై ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ తనిఖీలకు ఆదేశించింది. ఈ మేరకు ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో విజిలెన్స్ అధికారులు తనిఖీలు ముమ్మరం చేయడంతో రైస్ మిల్లర్లలో వణుకు మొదలైంది. ఉమ్మడి జిల్లా ధాన్యం ఉత్పత్తిలో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో ఉంది. ఇక్కడ వందలాది రైస్ మిల్లులు నిరంతరం కార్యకలాపాలు సాగిస్తుంటాయి. కానీ గత కొన్ని సీజన్లుగా ప్రభుత్వం కేటాయించిన సీఎంఆర్ బకాయిలు చెల్లించడంలో అనేక మిల్లులు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నాయి.

### ఒక్క మిల్లులోనే రూ.66.12 కోట్ల కుంభకోణం

నిజామాబాద్ రూరల్ మండలం కాలూరులోని శ్రీ సిద్ధి రామేశ్వర ఆగ్రో ఇండస్ట్రీస్‌లో అధికారులు నిర్వహించిన తనిఖీల్లో దిగ్భ్రాంతికర విషయాలు బయటపడ్డాయి. 202223 రబీ నుంచి 2025 26 రబీ సీజన్ వరకు సుమారు 20,368 మెట్రిక్ టన్నులు ధాన్యం మిల్లు గోడౌన్ల నుంచి మాయమైనట్లు గుర్తించారు. దీని విలువ దాదాపు రూ. 66.12 కోట్లు ఉంటుందని సమాచారం. ఈ ధాన్యాన్ని యాజమాన్యం పక్కదారి పట్టించిందని అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు.

### పేరుకుపోయిన బకాయిలు

జిల్లాలోని సుమారు 50 కంటే ఎక్కువ రైస్ మిల్లులు ప్రభుత్వానికి ఇవ్వాల్సిన నిల్వల్లో భారీగా బకాయి పడి ఉన్నట్లు గతంలో అధికారులు గుర్తించారు. గడిచిన ఖరీఫ్, రబీ సీజన్లకు సంబంధించిన వేలాది మెట్రిక్ టన్నుల సన్నధాన్యం ఇంకా మిల్లుల్లో ప్రాసెస్ కాకుండా ఉన్నట్లు కాగితాల్లో చూపుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో ఆ స్టాక్ ఉందా లేదా అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఉచితంగా ఇచ్చే రేషన్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి, దాన్ని మళ్లీ పాలిష్ చేసి ప్రభుత్వం ఇచ్చే సీఎంఆర్ కోటా కింద జమ చేసే రీసైక్లింగ్ ముఠాలు జిల్లాలో చురుగ్గా పని చేస్తున్నాయనే ఆరోపణలు తీవ్రంగా ఉన్నాయి.

### కఠిన చర్యలు అవసరం

బియ్యాన్ని పక్కదారి పట్టించిన మిల్లులపై 'ఆర్ఆర్ యాక్ట్' (రెవెన్యూ రికవరీ యాక్ట్) కింద కేసు నమోదు చేసి వారి ఆస్తులను జప్తు చేయాలి. బకాయిలు చెల్లించని రైస్ మిల్లులకు రాబోయే సీజన్లలో ధాన్యం కేటాయింపులను వెంటనే నిలిపివేయాలి. విజిలెన్స్ దాడులతో భయాందోళన చెందుతున్న పలువురు మిల్లర్లు రహస్య సమావేశాలు నిర్వహిస్తున్నారు. రాష్ట్రస్థాయిలో అధికార పార్టీ నాయకులు, మిల్లర్ల సంఘం రాష్ట్ర ప్రతినిధుల ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి, ఈ తనిఖీలను నిలిపివేసేందుకు పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. అధికారులు మాత్రం అక్రమార్కులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తూ దూకుడు పెంచుతుండటం గమనార్హం.



## ఖరీఫ్‌పై ఆశలు పెంచుతున్న శ్రీరాంసాగర్

**అక్షరటుడే, మెండోరా:** జిల్లాకు జీవనాడి అయిన శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో నీటిమట్టం ఖరీఫ్‌లో ఆశలు పెంచుతోంది. ఎగువ కురుస్తున్న వర్షాలతో జలాశయంలో నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో మెండోరా మండలం లోని పోచంపాడ్ ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతోంది. గురువారం ఉదయం 9 గంటల సమయానికి ప్రాజెక్టులోకి 21,438 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదు అవుతున్నట్లు అధికారులు తెలిపారు. మహారాష్ట్రలోని బాబ్లీ ప్రాజెక్టు నుంచి వరద నీరు విడుదల కావడంతో పాటు విష్ణుపురి, బాలేగావ్ ప్రాజెక్టులు దాదాపు 99 శాతం నిండిన నేపథ్యంలో శ్రీరాంసాగర్‌కు వరద కొనసాగుతోంది. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పూర్తి నీటిమట్టం 1,091 అడుగులు, పూర్తి సామర్థ్యం 80.50 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 1,077.30 అడుగుల వద్ద 38.41 టీఎంసీల నీటి నిల్వ ఉంది. ప్రస్తుతం ప్రాజెక్టు నుంచి కాకతీయ కాలువ ద్వారా 300 క్యూసెక్కులు, మిషన్ భగీరథకు 231 క్యూసెక్కులు వదులుతున్నారు. ఆవిరి రూపంలో 443 క్యూసెక్కులు పోతుంది.

## కొండాపూర్ చెరువును పరిశీలించిన సీపీ



**అక్షరటుడే, డిచ్‌పల్లి:** ఇటీవల కురిసిన వర్షాలకు సిరికొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొండాపూర్ గ్రామ శివారులో ఉన్న చెరువు కట్ట తెగిపోయింది. దీంతో బుధవారం అర్ధరాత్రి చెరువులోని నీరు పూర్తిగా బయటకు వెళ్లిపోయింది. చెరువు కట్టను గురువారం పోలీస్ కమిషనర్ సాయి చైతన్య సందర్శించారు. చెరువు కట్ట తెగిపోవడానికి ఉన్న కారణాలు, నీటి ప్రవాహం దిశ, జరిగిన నష్టం, సమీప గ్రామాలపై ప్రభావం, ప్రజల భద్రతకు తీసుకుంటున్న చర్యలపై సంబంధిత అధికారులను ఆరా తీశారు. పోలీసులు అప్రమత్తమై స్థానిక అధికారులతో సమన్వయం చేస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టినట్లు కమిషనర్ తెలిపారు. ప్రమాదకర ప్రాంతాల వద్ద ప్రజలు సంచరించకుండా తగిన హెచ్చరికలు జారీ చేయాలని, అవసరమైన చోట్ల బారికేడ్లు ఏర్పాటు చేసి పోలీసు పికెట్లను కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. ధర్పల్లి సీఐ భిక్షపతి, ఎస్సైలు రామకృష్ణ, సందీప్, సర్పంచ్ మానస తదితరులు ఉన్నారు.

## యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం నా బాధ్యత..: ఎమ్మెల్యే ధన్‌పాల్



**అక్షరటుడే, నిజామాబాద్ సిటీ:** యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం ప్రజాప్రతినిధిగా తన బాధ్యత అని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 9వ తేదీన జిల్లా కేంద్రంలోని ఆర్మూర్ రోడ్‌లోని శ్రీరామ గార్డెన్‌లో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. ఇందులో 60కి పైగా ప్రముఖ జాతీయ, అంతర్జాతీయ కంపెనీలు పాల్గొంటున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. 2 వేలకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పదో తరగతి, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, బీటెక్, పీజీ తదితర విద్యార్హతలు కలిగిన యువతీయువకులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పరిశ్రమలకు నిరుద్యోగులకు మధ్య వారధిగా నిలిచి స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకే ఈ మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు. నిజామాబాద్ యువతలో ఎంతో ప్రతిభ ఉందని, వారికి సరైన మార్గదర్శనం అందించడం తన బాధ్యత అని పేర్కొన్నారు. ఉద్యోగాల కోసం హైదరాబాద్, బెంగళూరు వంటి నగరాలకు వెళ్లాల్సిన పరిస్థితిని తగ్గించేందుకు ప్రముఖ కంపెనీలను ఇందూరుకు తీసుకురావడం కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని ధన్‌పాల్ చెప్పారు.

## కొండాపూర్ చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే



**అక్షరటుడే, డిచ్‌పల్లి:** వర్షాలతో సిరికొండ మండలం కొండాపూర్ ఊర చెరువు కట్ట ఇటీవల తెగిపోయింది. రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్. భూపతి రెడ్డి గురువారం చెరువు ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. తొలుత కొండాపూర్ సిరికొండ మధ్య ఉన్న కల్వర్టును పరిశీలించారు. అనంతరం కొండాపూర్ ఊర చెరువు కట్టపై కలియతిరుగుతూ.. ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. తూంపల్లికొండాపూర్ మధ్య దెబ్బతిన్న కల్వర్టు పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. దెబ్బతిన్న కల్వర్టులను సాధ్యమైనంత త్వరితగతిన మర్మమతులు చేపట్టాలని సంబంధింత అధికారులకు ఆదేశించినట్లు పేర్కొన్నారు. అటు జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్‌తో స్వయంగా చరవాణిలో మాట్లాడి.. ప్రస్తుత పరిస్థితులను వివరించారు. పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించినట్లు తెలిపారు. చెరువు కట్ట తెగిపోవడంతో పంట పొలాలు దెబ్బతిన్నాయని పేర్కొన్న ఎమ్మెల్యే .. బాధిత రైతులకు ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఛైర్మన్ ముప్ప గంగారెడ్డి, ఐడీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ సాయరెడ్డి, గోవర్ధన్ రెడ్డి, గొల్ల ఎర్రన్న, ఉమ్మాజి నరేష్, బాకరం రవి, సాయిరెడ్డి పాల్గొన్నారు.

## కారోబార్లకు ప్రత్యేక హోదాపై హామీ



**అక్షరటుడే, బాన్సువాడ:** కారోబార్లకు ప్రత్యేక హోదాపై మంత్రి సీతక్క సానుకూలంగా స్పందించారని కారోబార్ల సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు దుర్గాగౌడ్ పేర్కొన్నారు. హైదరాబాద్‌లో మంత్రి సీతక్క, సంబంధిత కమిషనర్‌తో కారోబార్ సంఘం ప్రతినిధులు సమావేశమయ్యామన్నారు. జీ.వో నెం.51 నుంచి కారోబార్లను మినహాయించి, వారికి ప్రత్యేక హోదా కల్పించాలనే అంశంపై చర్చించగా.. మంత్రి సీతక్క స్పందిస్తూ కారోబార్ల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తోందని పేర్కొన్నారన్నారు. జీ.వో. నెం.51 నుంచి మినహాయింపు కల్పిస్తూ కారోబార్లకు ప్రత్యేక హోదా ఇచ్చేలా వారం రోజుల్లో కొత్త జీవో విడుదల చేస్తామని హామీ ఇచ్చినట్లు ప్రతినిధులు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు ప్రభాకర్, జిల్లా కార్యదర్శి పిల్లి యాదగిరి, సభ్యుడు నామాల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధాపూర్ రిజర్వాయర్‌తో సాగునీటి కష్టాలు దూరం: ఎమ్మెల్యే పోచారం

**అక్షరటుడే, బాన్సువాడ:** సిద్ధాపూర్ రిజర్వాయర్‌తో సాగునీటి కష్టాలు దూరమవుతాయని ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. వర్ని మండలం సిద్ధాపూర్ రిజర్వాయర్ నిర్మాణ పనులను ఆయన గురువారం పరిశీలించారు. రిజర్వాయర్ నిర్మాణ పనుల పురోగతిని అధికారులు, ఇంజినీర్లతో సమీక్షించారు. నాలుగు బండ్‌లలో భాగంగా తొలి బండ్ నిర్మాణంలో రెండు స్లూయిస్‌లు (తూములు) పూర్తిగా నిర్మాణం పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. ఈ నిర్మాణాల వల్ల గతంలో సిద్ధాపూర్ చెరువులో నిల్వ ఉండే నీటి పరిమాణంతో పోలిస్తే ప్రస్తుతం దాదాపు రెట్టింపు స్థాయిలో నీటిని నిల్వ చేసే అవకాశం ఏర్పడిందని పేర్కొన్నారు. అలాగే కట్ట ఎత్తు సుమారు ఐదు మీటర్లు పెరగడంతో రిజర్వాయర్ నీటి నిల్వ సామర్థ్యం గణనీయంగా పెరిగిందన్నారు. రిజర్వాయర్ ద్వారా సిద్ధాపూర్ పరిసర ప్రాంతాల్లో భూగర్భ జలాల మట్టం పెరిగే అవకాశముందని తెలిపారు. ఆయకట్ట పరిధిలోని వ్యవసాయ భూములకు వానాకాలం, వేసవి పంటలకు అవసరమైన నీటి నిల్వ ఇప్పటికే అందుబాటులో ఉండడంతో రైతులకు సాగునీటి



ఇబ్బందులు ఉండవని వెల్లడించారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రిజర్వాయర్ పూర్తయిన అనంతరం ఆయకట్టు పరిధిలోని సుమారు 10 వేల ఎకరాలకు సాగునీటి సమస్య శాశ్వతంగా పరిష్కారమై, రైతులకు ఎంతో మేలు జరుగుతుందని పోచారం పేర్కొన్నారు.

## జయశంకర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**అక్షరటుడే, నిజామాబాద్ సిటీ:** తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ భవేష్ మిశ్రా సూచించారు. కలెక్టరేట్‌లో గురువారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ భవేష్ మిశ్రా ముఖ్య అతిథిగా విచ్చేసి, ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. జయశంకర్ అందించిన సేవలను కొనియాడారు. తెలంగాణ భావజాలాన్ని ఎంతో గొప్పగా ముందుకు తీసుకెళ్లిన మహనీయుడని ప్రశంసించారు. 1969 ఉద్యమంతో పాటు మలి విడత ఉద్యమం లోనూ ప్రజలను ప్రత్యేకించి విద్యార్థులు, యువతను ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో భాగస్వామ్యం చేశారని గుర్తు చేశారు. ప్రత్యేక రాష్ట్ర సాధనే ఆశ, శ్వాసగా ఆరు దశాబ్దాల పాటు సుదీర్ఘంగా అలుపెరుగని కృషి చేస్తూ ప్రజలలో ఉద్యమ స్ఫూర్తిని రగిలించిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. ఆయన సేవలను స్మరించుకునేలా ప్రభుత్వం అధికారికంగా జయంతి



వేడుకలు నిర్వహిస్తోందన్నారు. అంతకుముందు కంఠేశ్వర్ చౌరస్తాలో జయశంకర్ విగ్రహానికి అదనపు కలెక్టర్ వి.భుజంగరావు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఉర్దూ అకాడమీ ఛైర్మన్ తాహెర్ బిన్ హందాన్, ట్రైనీ కలెక్టర్ సురేష్, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, డీఆర్వో గీత, ఆర్డీవో రాజేంద్ర కుమార్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ సందీప్, బీసీ సంక్షేమ శాఖ ఇన్‌ఛార్జి అధికారిణి రజిత పాల్గొన్నారు.

www.aksharatodaynews.com
2
నిజామాబాద్/కామారెడ్డి
గురువారం
6.8.2026
AKSHARA TODAY

## కాంగ్రెస్ పార్టీలో చేరిన రిటైర్డ్ ఉద్యోగి



**అక్షరటుడే, డిచ్‌పల్లి:** కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న ప్రజా విధానాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. భూపతి రెడ్డి అన్నారు. ఇందల్వాయి మండలానికి చెందిన రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి ఎంసీ పోచయ్య గురువారం కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు నవీన్ గౌడ్ నేతృత్వంలో పార్టీలో చేరగా ఎమ్మెల్యే భూపతి రెడ్డి కండువా వేసి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేసే దిశగా కష్టపడి పనిచేయాలని, పార్టీలో కష్టపడ్డవారికి సముచిత స్థానం ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఫిషరీస్ పార్టీ ఛైర్మన్ శ్రీనివాస్, జిల్లా ఛైర్మన్ కాస్ప శ్రీనివాస్, ఇందల్వాయి సర్పంచ్ గంగామణిగంగారం, పార్టీ నాయకులు, ఆనంద్, బైరి రవి, అజయ్, నరేష్, నారాయణ, పోచయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.



## జాతీయ బీసీ మహాసభలకు తరలిన నాయకులు

**అక్షరటుడే, నిజామాబాద్ సిటీ:** జాతీయ బీసీ మహాసభలకు జిల్లా బీసీ సంక్షేమ సంఘం నాయకులు తరలివెళ్లారు.బెంగుళూరులో 11వ జాతీయ మహాసభ జరుగనున్నందున తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం నిజామాబాద్ అధ్యక్షుడు నరాల సుధాకర్ ఆధ్వర్యంలో నాయకులు వెళ్లారు. ఈ కార్యక్రమానికి మేయర్ ఉమారాణి జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మహాసభ విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ, బీసీ వర్గాల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం సాధనకు ప్రతి ఒక్కరూ ఐక్యంగా కృషి చేయాలని కోరారు.

## ఈనెల 30న హసన్ టాక్లీకి మందకృష్ణ మాదిగ రాక



**అక్షరటుడే, బాన్సువాడ :** డోంగ్లీ మండలం హసన్ టాక్లీ గ్రామంలో సాహిత్య సామ్రాట్, లోక్ షాహిర్ అన్నాభావు సాఠె నూతన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఈనెల 30న ఘనంగా నిర్వహించనున్నట్లు గ్రామ సర్పంచ్ నక్కేవార్ దత్తు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సామాజిక ఉద్యమ నాయకులు, ఎంఆర్పీయస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ హాజరవుతారని వెల్లడించారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ఎమ్మార్పీఎస్ కామారెడ్డి జిల్లా ఇన్‌ఛార్జి మంథని సామేల్ మాదిగ నేతృత్వంలో, తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కాదేపురం గంగన్న ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి కార్యక్రమానికి ఆహ్వానించినట్లు సర్పంచ్ తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు గ్రామ ప్రజలు, యువత పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రతినిధులు నక్కేవార్ లాలు, బక్కావార్ సాయిలు, నక్కేవార్ మారుతి, సాయినాథ్, బోయి సతీష్, అంకుష్ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో..



నిజామాబాద్ కమిషనరేట్ కార్యాలయంలో..




నగరంలోని కంఠేశ్వర్ చౌరస్తాలో..

# తెలంగాణ సిద్ధాంతకర్తకు ఘననివాళులు

తెలంగాణ సిద్ధాంతకర్త, ఆత్మగౌరవ పోరాట పథ నిర్దేశకుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతిని ఉమ్మడిజిల్లాలో ఘనంగా నిర్వహించారు. నిజామాబాద్ నగరంలోని కంఠేశ్వర్ చౌరస్తాలో ఆయన విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు. స్వచ్ఛంద సంస్థలు, , ఉద్యోగ సంఘాల నాయకులు, బీఆర్ఎస్ నాయకులు ఆయన సేవలను కొనియాడారు. – అక్షరటుడే, నెట్‌వర్క్



జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో..



నిజామాబాద్ రీజినల్ కార్యాలయంలో..



బాన్సువాడ పట్టణ కేంద్రంలో..



ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయంలో...




ఆర్మూర్ చేనేత సంఘం అధ్యక్షుడు గంగమోహన్ చక్రు ఆధ్వర్యంలో...



డిచ్ పల్లి బెటాలియన్‌లో ..



ఆర్మూర్ ఎంవీఐ కార్యాలయంలో...



జక్రాన్ పల్లి మండలం పుప్పాలపల్లిలో..



భీమ్‌గల్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ బోదిరె నాగమణి..



## రెంజర్లలో సీసీ డ్రైనేజీ పనులకు శ్రీకారం

**అక్షరటుడే, ముప్కాల్:** మండలంలోని రెంజర్లలో పంచాయతీ నిధులతో సీసీ డ్రైనేజీ నిర్మాణ పనులను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ లావణ్య-భూమేశ్వర్ మాట్లాడుతూ గ్రామంలో పారిశుధ్యాన్ని మెరుగుపర్చడంతో పాటు వర్షంనీరు నిల్వ ఉండకుండా డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తిచేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఉపసర్పంచ్ ఆకుల రాజేందర్, గ్రామపంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



## ఉచిత కంటి వైద్య శిబిరం

**అక్షరటుడే, ఎల్లారెడ్డి:** నిరుపేదలకు ఉచిత వైద్యసేవలు అందించేందుకు జిల్లా అంధత్వ నివారణ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రిలో ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. ఈ శిబిరంలో మొత్తం 49 మంది రోగులకు కంటి పరీక్షలు నిర్వహించారు. పరీక్షల అనంతరం 22 మందికి కళ్ళజోళ్లు అవసరమని గుర్తించి ప్రిస్క్రిప్షన్ ఇచ్చారు. చికిత్స అవసరమైన వారిలో ఆరుగురిని బాన్సువాడ లయన్స్ ఐ హాస్పిటల్‌కు ఐఓఎల్ సర్జరీ నిమిత్తం ఒకరిని సరోజినీదేవి కంటి ఆస్పత్రికి రిఫర్ చేశారు. హరికిషన్ రావు, ఆస్పత్రి సిబ్బంది పాల్గొని సేవలు అందించారు.

## జీవకోటికి మొక్కలే ఆధారం



**అక్షరటుడే,ఆర్మూర్ :** జీవకోటి మనగడకు మొక్కలు ఆధారమని ఆర్మూర్ మున్సిపల్ ఛైర్‌పర్సన్ గోనె లహరి రఘు అన్నారు. వన వనమహోత్సవంలో భాగంగా గురువారం ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని 1వ వార్డులో మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సడక్ వినోద్, విజయ అగర్వాల్, గోనె రఘు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## జైల్‌భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



**అక్షరటుడే, ఆర్మూర్:** క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఈనెల 10న జైల్‌భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏఐయూకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పట్టణంలో వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ.. ఎంఎస్‌పీపై మోదీ సర్కారు రైతంగానికి మోసపూరిత హామీలు ఇచ్చిందన్నారు. ఏఒక్క హామీ నెరవేర్చకపోగా మూడు రైతు వ్యతిరేక కార్పొరేట్ చట్టాలు తీసుకొచ్చి వాటితో అదానీ, అంబానీలకు మేలుచేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, ఏఐయూకేఎస్ రాష్ట్ర కార్యదర్శి దేవారం, టీయూసీఐ జిల్లా అధ్యక్షుడు ముత్తెన్న, టీయూసీఐ రాష్ట్ర నాయకులు సత్యక్క, జిల్లా నాయకులు రాజేశ్వర్, ఏఐయూకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాబన్న, ఏఐపీకేఎంఎస్ నాయకులు కిషోర్, కిషోర్, పీఈఎస్‌యూ రాష్ట్ర నాయకులు నిఖిల్, టీయూసీఐ నాయకులు అరవింద్, నజీర్, పద్మ రైతు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జీపీ కార్యదర్శి నిర్లక్ష్యం.. కార్మికులకు అందని వేతనాలు



**అక్షరటుడే, బాన్సువాడ:** గ్రామపంచాయతీ కార్మికులకు ప్రభుత్వం ప్రతినెలా అందించే గౌరవ వేతనం సకాలంలో అందకపోవడంతో వారు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం ప్రభుత్వం వారికి బ్యాంక్ ఖాతాల్లో వేతనం జమ చేస్తున్నప్పటికీ గతంలో మాన్యువల్‌గా ఇవ్వాల్సిన గౌరవ వేతనం అందకపోవడంతో వారు ఆందోళన చెందుతున్నారు. బాన్సువాడ మండలం మొగులాన్ పల్లి తండా గ్రామపంచాయతీలో ముగ్గురు కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు. గ్రామ పరిశుభ్రత, డ్రైనేజీల శుభ్రపర్చే పనులు, చెత్త సేకరణ, పారిశుధ్య నిర్వహణ వంటి కీలక బాధ్యతలను నిర్వర్తిస్తున్నప్పటికీ, తమకు రావాల్సిన గౌరవ వేతనం అందక కుటుంబ పోషణ భారంగా మారిందని వారు వాపోతున్నారు. ఆన్‌లైన్ చెల్లింపుల విధానం ప్రారంభానికి ముందు మాన్యువల్‌గా చెల్లించాల్సిన రెండు నుంచి మూడు నెలల వేతనాన్ని పంచాయతీ కార్యదర్శి ఇప్పటివరకు విడుదల చేయలేదని ఆరోపిస్తున్నారు. ఈ విషయమై పలుమార్లు కార్యదర్శిని సంప్రదించినా సరైన స్పందన లేకపోవడంతో తీవ్ర నిరాశకు గురయ్యామని వారు తెలిపారు. నెలవారీ వేతనంపైనే కుటుంబ జీవనం ఆధారపడిన తమలాంటి కార్మికులకు మూడు నెలల గౌరవ వేతనం నిలిచిపోవడంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఇంటి అద్దె, పిల్లల చదువులు, నిత్యావసర ఖర్చులు, వైద్య అవసరాలు తీర్చుకోవడం కూడా కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమకు రావాల్సిన బకాయి వేతనాలను వెంటనే విడుదల చేయాలని కోరుతున్నారు.

## విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించడమే టీవీయూవీ లక్ష్యం



**అక్షరటుడే, నిజామాబాద్ సిటీ:** విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించడమే టీవీయూవీ లక్ష్యమని సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ నిజ్జన రమేష్ ముదిరాజ్ పేర్కొన్నారు. తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక దశాబ్ది ఉత్సవాల సందర్భంగా అకాడమిక్ ఎక్సెలెన్స్ అవార్డుల ప్రదానోత్సవాన్ని గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథి డాక్టర్ కవితారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివితే విజయం తప్పకుండా సాధించగలరన్నారు. డీఐఈవో రవికుమార్ మాట్లాడుతూ చదువులో కష్టపడితే విజయం సొంతమవుతుందని పేర్కొన్నారు. గిరిరాజ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. రామ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ టీవీయూవీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అకాడమిక్ ఎక్సెలెన్స్ అవార్డుల కార్యక్రమం స్ఫూర్తిదాయకమన్నారు. అడ్వకేట్ ఆశ నారాయణ, రామవత్ లాల్ సింగ్, విశ్వతేజస్ నవీన్, కావ్య, రాంపూర్ అజయ్ పాల్గొన్నారు.

## సుష్మా స్వరాజ్‌కు బీజేపీ నేతల ఘన నివాళి



**అక్షరటుడే, బాన్సువాడ:** కేంద్ర మాజీ మంత్రి, పద్మ విభూషణ్ పురస్కార గ్రహీత, 'తెలంగాణ చిన్నమ్మ'గా పేరుగాంచిన సుష్మా స్వరాజ్ వర్ధంతిని బీజేపీ బాన్సువాడ పట్టణ కార్యాలయంలో నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బీజేపీ పట్టణ అధ్యక్షుడు కొనాల గంగారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధనలో సుష్మా స్వరాజ్ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. తెలంగాణ ప్రజలు ఆమెను ప్రేమతో 'తెలంగాణ చిన్నమ్మ'గా పిలిచారని, ఆమె సేవలను రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ మరువరని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు ప్రసాద్, పట్టణ ప్రధాన కార్యదర్శులు చిరంజీవి, ఉమేష్, నాయకులు చీకటి రాజు, పాశం భాస్కర్ రెడ్డి, శివశంకర్, అశ్విన్, మహేందర్, పురుషోత్తం, పద్మ, నరేష్, భూమేష్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

## 'సమరసతా సంకల్ప్ అభియాన్'ను విజయవంతం చేయాలి




**అక్షరటుడే, నిజామాబాద్ సిటీ:** 'సమరసతా సంకల్ప్ అభియాన్'ను విజయవంతం చేయాలని బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పోతుల పురుషోత్వం పేర్కొన్నారు. నగరంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గురు సంత్ రవిదాస్ మహారాజ్ జయంతి సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. గురు సంత్ రవిదాస్ ఇచ్చిన 'అందరూ సమానులే' సందేశాన్ని ప్రతి పౌరుడికి తెలియజేయడమే ఈ సమరసత సంకల్ప్ అభియాన్ ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. ఆదిలాబాద్ నుంచి ప్రారంభమైన ఈ కలశ యాత్ర, బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో ప్రతి జిల్లాకు, మండలానికి చేరుతుందన్నారు. పీఎం 'సబ్‌కా సాథ్ - సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్ - సబ్‌కా ప్రయాస్' అనే సిద్ధాంతాన్ని ప్రజలకు మరింత చేరువ చేయడమే మా లక్ష్యమన్నారు. అనంతరం ఎస్సీ మోర్చా రాష్ట్ర కోశాధికారి శివ ప్రసాద్ మాట్లాడుతూ.. వారణాసిలో గురూజీ సంచరించిన ప్రాంతాల్లో మట్టిని కలశంలో సేకరించామన్నారు. ఈ మట్టితో ఈనెల 1వ తేదీన తెలంగాణలోకి యాత్ర ప్రవేశించిందన్నారు. నాయకులు కెప్టెన్ రాజు, మురళీకృష్ణ, గాజుల శంకర్, అఖిలేష్, శ్రీనివాస్, శంకర్, రఘువరన్ తదితరులు పాల్గొన్నారు.